

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం 18-5-2024 పేజీలు 5

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## ఉత్తరాంధ్రలోని 34 సీట్లు మావే..

**- జూన్ 9న సీఎం గా జగన్ విశాఖలో ప్రమాణ స్వీకారం**
**- సమయం, వేదిక త్వరలో ప్రకటిస్తాం**
**- పోలీసులు న్యాయబద్ధంగా వ్యవహరించాలి**
**- రాజకీయ పార్టీలు హింసను ప్రోత్సహించ వద్దు**
**- మంత్రి బొత్స సత్యనారాయణ**

సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం

జూన్ 4న వెలువడనున్న సార్వత్రిక ఎనికల ఫలితాలు వైసీపీకి అనుకూలంగా ఉంటాయని ఉత్తరాంధ్రలోని 34 సీట్లు వైసీపీ ఖాతాలో పడనున్నాయని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల్లో ఇంచుమించు 151 సీట్లకు పైబడి వైసీపీ సాధిస్తుందని, అదే విధంగా 22 ఎంపి స్థానాలను తమ పార్టీ కైవసం చేసుకుంటుదని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 9న రెండవ పర్యాయం ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. దీనికి సంబంధించి సమయం, వేదిక మిగతా 2లో



## ఎన్నికల తర్వాత వైసీపీ నేతల దాడులు దారుణం

**-బీజేపీ ఉత్తరం అభ్యర్థి విష్ణుకుమార్ రాజు**

3 లో



# నగరంలో నిశ్శబ్దం

**-ఎవరి ఊహలు వారివే..!-సేద తీరుతున్న నేతలు**

**పందాల్లో నేతలు బిజీ బిజీ..**



విశాఖపట్నం, మే 17, మేజర్‌న్యూస్ : ఎప్పుడూ సభలు... సమావేశాలు...కార్యకర్తల హడావిడిలతో కళకళలాడే పార్టీ కార్యాలయాలు గత నాలుగు రోజులుగా నిశ్శబ్ద వాతావరణంలో ఉన్నాయి. మహా నగరంలోనూ ఎన్నికల తర్వాత రాజకీయ సందడి తగ్గడంతో నగర వ్యాప్తంగా నిశ్శబ్దం ఆవహించినట్టయ్యింది. ఈ నెల 13వ తేదీ వరకూ ఉన్న హడావిడి ఓ ఎత్తయితే ఇప్పటి హడావిడి చూస్తుంటే మరో ఎత్తులా కనిపిస్తోంది. నిత్యం మందీమార్బలంతో తిరిగే నేతలు ఎక్కడికక్కడే చతికిలబడి పోవడంతో కార్యకర్తలు సైతం డీలాపడినట్టు కనిపిస్తున్నారు. నగరంలోని ప్రధాన పార్టీల కార్యాలయాల్లో కూడా ఎలాంటి కార్యక్రమాలు లేకపోవడంతో కార్యకర్తలు కూడా ఆ వైపు కన్నెత్తడం లేదు. అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోనే నేతలు కార్యక్రమాలు చేసేసుకుంటుండడంతో అక్కడితోనే సరిపెట్టేసుకుంటున్నారు. దీంతో నగరంలోని ప్రధాన పార్టీ కార్యాలయాలు బోసిపోతున్నాయి. నామినేషన్ల ఘట్టం ప్రారంభానికి నెలన్నర రోజుల నుంచే మహా నగరంలో ఎన్నికల వేడి రాజుకుంది. అప్పటికే టికెట్లు ఖరారు అయిన వారంతా ఏదో రూపంలో ప్రజల చెంతకు వెళ్లి ఆశీర్వాదాలు స్వీకరించే పనిని మొదలెట్టేశారు. హారతులిస్తే ఒక రేటు..పూల దండేస్తే మరో రేటు అన్నంతగా అభ్యర్థులు దిగజారిపోయారు. ఈ తంతును చూసిన మహిళామణులు ఒకరికి ఒకరు పోటీగా హారతులతో హోరెత్తించి అందినంతా అందుకున్నారు. ఇదేదో చౌకబేరం భలే ఉందనుకున్న నేతలు కూడా అదే రీతిన ఆఖరు వరకూ కొనసాగించి జోష్ పెంచారు. ఇప్పుడు ఎన్నికలు సజావుగా పూర్తయి...ఓటరు తీర్పు ఈవీఎంలో భద్రంగా ఉండడంతో చేసేది లేక ఊర్లో తిరిగి గొప్పలు చెప్పుకోలేక ఇంటి పట్టునే ఉంటున్నారు. మరి కొంతమంది సీనియర్ నేతలు అయితే తమ పార్టీ అభ్యర్థులే గెలుస్తారంటూ పందాలకు దిగుతున్నారు. రూ. లక్షలు పది లక్షలు ఇస్తామంటూ ఛాలెంజ్‌లతో రాత్రి కొన్ని హోటళ్లలో దర్జాగా బెట్టింగులు జరుగుతున్నాయి. ఆయా పార్టీలకు చెందిన తల పండిన నేతలే ఈ పందాలకు ఆజ్యం పోస్తున్నారు. దీంతో ఛోటా మోటీ నేతలు సైతం బెట్టింగులతో అదరగొడుతున్నారు.

**ఊహల్లో నేతలు...ఊర్లో కుమ్ములాటలు..!**

ఎన్నికల తర్వాత నేతలు ఊహల్లో ఉన్నారు. ఎవరి అంచనాలు వారికున్నాయి. ప్రతీ చోటా ఎవరెవరికి ఎన్నెన్ని ఓట్లు పడ్డాయో అన్ని పార్టీల ముఖ్య నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఆ మేరకు అంచనాలతో కొందరు హుషారుగా ఉంటే మరి కొందరు కూడికలు..తీసివేతల్లో బిజీగా గడుపుతున్నారు. చాలా బూత్‌లలో ఓట్ల అంచనాలు ఓ లెక్కన పట్టేశారు. మొదటి నుంచీ ఇదే పనిపై ఉండే కొందరు నేతలు ఇంటింటి లెక్కలు..ఓటర్ల లెక్కలు కలిపి ఎవరెవరికి ఎన్ని ఓట్లు పడ్డాయో అన్న దానిపై ఓ నిర్ణయానికి వచ్చినట్టు చెప్పుకుంటున్నారు. ఆ మేరకు ధీమా వున్న నేతలు కాస్త ఊపిరి తీసుకుంటున్నారు. మరి కొన్ని చోట్ల

# భూగర్భ జలవనరులను కాపాడుకోవాలి

**- జీవవైవిధ్య దినోత్సవంను విజయవంతం చేయండి - ఎకో వైజాగ్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి**
**- ప్రకృతి ఆధారిత పంట క్షేత్రాలే ఆరోగ్యకరం - కృష్ణ, జలవనరుల విశ్రాంత శాస్త్రవేత్త, జాతీయ జల శక్తి మిషన్**

విశాఖ పట్నం, మే 17, మేజర్‌న్యూస్ : భూగర్భ జలవనరులను కాపాడుకోవాలి, జీవ వైవిధ్య ప్రణాళికలో భాగస్వాములవ్వండి అని జాతీయ జల శక్తి మిషన్ జలవనరుల విశ్రాంత శాస్త్రవేత్త కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం సింహాచలం గోశాలలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం దృష్టిలోనికి తీసుకుని ఎకొవైజాగ్ కార్యక్రమాన్ని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 22 అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ సమస్త జీవరాశినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదె అని గుర్తించాలన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2024 ప్రణాళిక లొ ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. బెంగుళూరులో వలె ఏ నగరంలో కూడా భూగర్భ జలాలు అడుగంటకుండా ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాలని కోరారు. నగరవాసులంతా, పచ్చని చెట్లు నాటి పెంచడం, భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చెయ్యాలన్నారు. సింహాచలం దేవస్థానం ఇంజినీర్ డి. రామరాజు (హరి) మాట్లాడుతూ 100 ఎకరాల్లో జీవవైవిధ్య పరిరక్షణ కోసం విభిన్నమైన చెట్లు తో ఒక సామాజిక వనం పెంచుతున్నామన్నారు. ప్రకృతి ఆధారిత పంటలు పండించుతున్నామన్నారు. పశు పక్ష్యాదులు కోసం ఎక్కడికక్కడ నీటి సౌకర్యం కల్పించామని వివరించారు. సిబ్బందికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రకృతి ఆధారిత రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ ఎకో వైజాగ్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని, ప్రకృతి ఆధారిత పంటలు, మిద్దె తోటలు పెంచి ఆరోగ్యంగా జీవించండి అని కోరారు. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదె అని అన్నారు. జీవవైవిధ్యం కోల్పోవడం వల్ల మన ఆరోగ్యంతో సహా అన్నింటికీ నష్టం కలుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం , ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి తదితరులు మాట్లాడారు




## ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను రెండో రోజు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



విశాఖపట్టణం, మే 17:- రోజువారీ తనిఖీలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున శుక్రవారం రెండో రోజు తనిఖీ చేశారు. అక్కడ భద్రతాపరమైన చర్యలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విధుల నిమిత్తం కేటాయించి అన్ని విభాగాల అధికారులు, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల తలుపులకు వేసిన సీళ్లను నిశితంగా పరిశీలించారు. అధికారులు, పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ఆయా లాగ్ బుక్స్లో సంతకాలు చేశారు.ఆయన వెంట వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

## కేఏ పాల్‌పై చీటింగ్ కేసు

**- పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**
**- ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తానని రూ.50 లక్షలు తీసుకున్నారని ఆరోపణ**
**- రంగారెడ్డి జిల్లా గూడెంకు చెందిన కిరణ్ అనే వ్యక్తి ఫిర్యాదు**



విశాఖపట్నం, మే 17, మేజర్ న్యూస్ : విశాఖ మహా నగరానికి చెందిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌పై చీటింగ్ కేసు నమోదైంది. తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాద్ పరిధి పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తానని చెప్పి తన వద్ద రూ.50 లక్షలు తీసుకున్నారని రంగారెడ్డి జిల్లాలోని జిల్లెలగూడెంకు చెందిన యస్ కిరణ్ ఫిర్యాదు చేశారు. తనకు ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్ ఇస్తానని డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశపడి ఆయనకు రూ.30 లక్షలు ఆఎ మిగతా 2లో

# కోర్టు ఆదేశాలతోనైనా అధికారులు ఇసుకాసురుల ఆట కట్టించేనా?



వంగర మే 17 మేజర్ న్యూస్ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకైనానూ సంబంధిత అధికారులు అక్రమఇసుక తవ్వకాలను నిలిపి వేస్తారా నన్న ది చూడాల్సిందేనన్న ది సర్వత్రా చర్చ నీయశంగా మారింది.అక్రమ ఇసుక తవ్వకాలను ప్రతీ జిల్లాలో జిల్లాకలెక్టర్‌నేతృత్వంలో పోలీసులు,వివిధ విభాగాల అధికారులతో కమిటీ వేసి అనైథరైజుడు క్వారీ ల నుండి అక్రమ ఇసుక తవ్వకాలు తరలింపును ఆపించాలనిఅదేశాలు జరీ చేసింది.సంబంధిత అధికారులు ఇసుకాసురులు పైకఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికిఅదేశాలు జారీచేసింది.అయితే సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇసుకాసురుల ఆట ఎప్పటిలోగా కట్టిస్తారా నన్న ది సర్వత్రా ఎదురు చూస్తున్నారు. గత కొన్నే ళ్లగాఇసుకాసురులు ప్రభుత్వఅనుమతులు లేకుండా అక్రమంగా వంగర,వీరఘట్టం,రేగిడి తదితర మండలాల పరిధిలలో గల పదులు సంఖ్యల రేవులను నాగావళి,వేఘా వతి,సువర్ణ ముతదితర నదుల్లో నుంచి నదీ పరివాహక గ్రామాల వారు,ఇతర మండలాల వారు ట్రాక్టర్ల తో అనునిత్యం యథేచ్ఛగా ప్రకృతి సంపద అయిన ఇసుకను అక్రమార్కులు కొల్లగొడుతూ ఇసుక మాఫియా సొమ్ము చేసుకుంటున్నది. “రోజురోజుకు రెచ్చిపోతోంది. ఇసుకఅక్రమ తవ్వకాలుకొనసాగుతున్నాజియి.రోజుకు మిగతా 2లో



### కోర్టు ఆదేశాలతోనైనా అధికారులు

## ఇసుకాసురుల అట కట్టించేనా?

(మొదటి పేజీ తరువాయి)

వందల ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు మాత్రం అక్రమార్కులను చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్నఆరోపణలున్నాయి. అక్రమంగా తరలిస్తున్న ఇసుక వ్యాపారులపై ప్రత్యేక దృష్టి సారించిన దాఖలాల్లేవు. దీంతో అనధికారికంగా ఇసుక తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించడం నేరం' అని అధికారులకు, అక్రమార్కుల కు తెలిసినప్పటికీఇసుకను తరలిసున్నారు. నాయకులసిఫార్సు మేరకు అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఫిర్యాదులు వచ్చినా తమది కాదులే అన్న చందంగా ఏమి చేయలేక అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నాగావళి నది నుండి వంగర మండలంలో ఆరు గ్రామాల వద్దను గల అనదికార గ్రామాల వద్ద నుండి,రేగిడి మండల పరిధిలో గల తునివాడ,కందిశ తదితర రేవుల వద్దనుంచి,వీరఘట్టం మండలంలో గల బిటివాడ, పాలమెట్ట,నందివాడ, కెల్ల,తదితర రేవుల నుండి నిత్యం అక్రమంగా ఇసుక ˊవాణా చేస్తున్నారు. వేఘావతి నది నుండి ఇరువాడ,మరువాడ,కోణంగిపాడు, బలిజిపేట మండలం వంతరాం,తదితర రేవులనుండి,సువర్ణముఖినది నుండి కొండచాకరాపల్లి, కొప్పరమన్యం జిల్లా బలిజిపేట మండలంలో నారాయణ పురం,అరసాడ,అజ్జాడ,సీతానగరవరకూ మరో ఆరేడు గ్రామాల నుండి విచ్చల విడి ఇసుక వ్యాపారం జరుగుతుంది. ఈ గ్రామాల నుండి రాత్రుల్లో ఎక్కువగా ఇసుక సరఫరా చేస్తున్నారనే వినికిడి ఉంది. పగలు రాత్రి అన్న తేడాలేకుండా ఇసుక వ్యాపారం జోరుగాసాగుతోంది. "ఇసుక.. బంగారం కంటే విలువైందిగా మారిపోయింది. కొందరు అక్రమార్కులు అయితే ఈ ఇసుకను ప్రయివేటు వ్యక్తుల స్థలంలో నిల్వ ఉంచిన సంగతి కనీసం ల్యాండ్ ఓనర్లకు కూడా తెలియకపోవడం ఆశ్చర్యం. అయితే ఇసుక స్మగ్లర్లు రెండో కంటికి తెలియకుండా రాత్రికి రాత్రే అక్రమంగా ఏర్పాటు చేసిన క్వారీల నుంచి తవ్వి తీసుకొస్తున్నట్లు సమాచారం.స్మగ్లర్లు ఈ అక్రమ ఇసుక దందా యథేచ్ఛగా సాగిస్తున్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా తమ స్థలంలో తనకే తెలియకుండా ఇసుకని తెచ్చి నిల్వ ఉంచారంటూ బాధితులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరచి ఇసుక దందా నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని, తమ స్థలంలో నిల్వ ఉన్న ఇసుకను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇసుకను అక్రమంగా సంపాదిస్తున్నవారి భరతం పట్టాలంటున్నారు.ఎలాంటి ప్రభుత్వ రిచ్ లేనప్పటికీ ఇసుకాసురులు ప్రతి రోజూ రాత్రి, పగలనే తేడా లేకుండా భారీగా ఇసుకను తోడేస్తూ అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పల్లెల్లోని వినియోగదారుల అవసరమే అవకాశంగా మార్చుకొని అక్రమార్కులు అందినకాడికి దండుకుంటున్నారు.లోడుకు రూ.5 వేల పైనే ఒక్కో ట్రాక్టర్ లోడు ఇసుకకు రూ.5 వేల నుంచి రూ.6వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత దర్జాగా అక్రమార్కులు నదుల్లో నుండి అనైదరైజుడిగా ఇసుకను జాలి పట్టి మరి సరఫరా చేస్తున్నారంటే ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంట్టుతున్నాయని చుట్టుపక్కల రైతులు వాపోతున్నారు. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ తదితర అధికారలుపట్టించుకోవట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో అక్రమార్కులు అదే అదునుగా ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు,ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.అయితే సుప్రీం కోర్టుఅదేశాలు మేరకు అక్రమ ఇసుక తవ్వకాలు తరలింపు లు నిలుపు దల ఎప్పటిలోగా చేస్తారానన్నది వేచి చూడవలసిందే .

## నగరంలో నిశ్శబ్దం...!

(మొదటి పేజీ తరువాయి)

డబ్బులు తీసుకుని మరీ ఓట్లేయని ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వివాదాలు రాజేస్తున్నారు. విశాఖ మహా నగరంలో ఇటీవల రెండు సంఘటనలు ఈ కోవలోకి చెందినవిగా చెప్పుకుంటున్నారు. విశాఖ కంచరపాలెం పరిధిలో రెండు కుటుంబాలపై ఓ వర్గం నేతలు దాడి చేసినట్టు పోలీసులకు ఫిర్యాదులు రావడంతో వివాదాలు ఇప్పుడిప్పుడే నగరంలో రాజుకుంటున్నాయని పోలీసులు భావిస్తున్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎక్కడికక్కడ అణచి వేసేందుకు పోలీసులు గట్టిగానే ప్రణాళికలు రచిస్తున్నారు. దీంతో చాలా వరకూ వివాదాలు బయటకు రాకుండా ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. అయితే నివురుగప్పిన నిప్పులా చాలా వార్డుల్లో ప్రధాన పార్టీల కార్యకర్తల మధ్య వివాదాలున్నాయి. ఎన్నికల తర్వాత ఆ వివాదాలన్నీ పురుడు పోసుకుంటున్నట్టు వీధుల్లో ప్రచారం జరుగుతోంది.

## ఉత్తరాంధ్రలోని 34 సీట్లు మావే..

(మొదటి పేజీ తరువాయి)

తరువాత ప్రకటిస్తామని స్పష్టం చేశారు. గడచిన పోలింగ్ ప్రక్రియ ఉత్తరాంధ్రాలో ప్రశాంతంగా జరిగిందని, రాజకీయ పార్టీలు ప్రశాంతతను కాపాడాలని కోరుకుంటున్నానన్నారు. రాజకీయ నాయకునిగా కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు కావాలని ఆకాక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రయోజనాల రీత్యా తమ పార్టీ సీట్లు కేంద్రానికి అవసరం ఉండేలా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. పోలింగ్ ముందు రోజుల్లో రాష్ట్రంలోని పలు కీలకశాఖ అధికారుల మార్పుల్లో జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల కొన్ని ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. సమయాభావం కారణంగా కొత్తగా వచ్చిన అధికారులు అవగాహన కల్పించుకుకోలేక పోయారని ఏ ప్రాంతంలో అధికారుల మార్పిడి జరిగిందో ఆ ప్రదేశాల్లో అల్లర్లు జరిగాయన్నారు. అధికారిని మార్చే సమయంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేంద్రం నుంచి వచ్చి రిటైర్డ్ పోలీసు అధికారి నిర్ణయాల వల్లే ఇలా జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ నియమించిన పోలీసు అధికారి ఏక పక్ష నిర్ణయాలపై తాము గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నామని మంత్రి బొత్స స్పష్టం చేశారు.

## కేఏ పాల్‌పై చీటింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

ˉ లైన్ ద్వారా, మిగిలిన రూ.20 లక్షలు పలు దఫాలుగా నగదు రూపంలో ఇచ్చానని పేర్కొన్నారు. కిరణ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.నగదు బదిలీకి సంబంధించిన రికార్డులను పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు నగదు లావా దేవీలు వీరిద్దరి మధ్య జరిగినట్టు పోలీసులు నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

### 20 న వేదర్శి అన్నమయ్య

## సంకీర్తన శిక్షణ శిబిరం



ఆరిలోవ, మే 17 (మేజర్ న్యూస్ ) జీవీఎంసీ 9వ వార్డు, విశాలాక్షి నగర్ భక్తతుకారం రామాలయం లో ఈనెల 20 నుండి 24 తేదీ వరకు ఉదయం 7: గంల నుండి 9 గంటల వరకు అమ్మ కొండవీటి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తన శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జ్యోతిర్మయి సెంట్రల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ పండా తెలిపారు. సంకీర్తన సులభుడైన స్వామికి ప్రీతికరమైన అన్నమయ్య సంకీర్తనలను అర్థ సహితముగా ఆనందానుభూతిని అందిస్తూ 5 రోజుల పాటు తిరుమల శ్రీవారి సంకీర్తనల రాయబారి "అమ్మ కొండవీటి జ్యోతిర్మయి" స్వయంగా సంకీర్తనలలో శిక్షణను ఇవ్వనున్నారు. ఆసక్తి కల్గినవారు 6 సంల పిల్లల నుండి 90 సంవత్సరాల పెద్దల వరకు ఆడ, మగ భేదం లేకుండా నేర్చుకునే అవకాశం విశాఖపట్నం, హనుంతువాక జంక్షన్, విశాలాక్షినగర్ ప్రాంతంలో లభించబోతుంది. ఈ 5 రోజుల శిక్షణలో పాల్గొన్న ప్రతి వారికి అమ్మ జ్యోతిర్మయి చేతుల మీదుగా సర్టిఫికేట్ అందించబడుతుంది. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు.గురు అమ్మ

### కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఇంటర్ విద్యార్థులను జాయిన్ చేయండి



రావికమతం, మే 17, మేజర్‌న్యూస్: ఈ ఏడాది పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను మండలంలో కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని ఈ కళాశాల ప్రిన్సిపాల్ సత్యవతి కోరారు. ప్రిన్సిపల్ తోపాటు

### కళాశాల అధ్యాపకులు గ్రామాలలో ప్రచారం

కళాశాల అధ్యాపకులు శుక్రవారం వివిధ గ్రామాలలో పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. తమ కళాశాలలోనాడు –నేడు కార్యక్రమంలో విశాలమైన తరగతి గదులు,అన్ని రకాల మౌలిక వసతులు తో పాటు,ప్రైవేటు కళాశాలలకు దీటుగా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యబోధన అందిస్తున్నామన్నారు., కళాశాలలో లైబ్రరీ తో పాటు అధునాతనమైన ల్యాబ్ సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్ష ఫలితాల్లో జిల్లాలో మూడవ స్థానం సాధించిదన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 15నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు 10వ తరగతి పాసయ్యిన మార్కు మెమో తో పాటు ఆధార్, కుల, ఆదాయధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉందన్నారు.

# అగ్ని ప్రమాదాలపై 2 నిమిషాల్లో అప్రమత్తం

### - ప్రాంతీయ అగ్నిమాపక అధికారి డి నిరంజన్ రెడ్డి
### - ఫైర్ అండ్ సెక్యూరిటి ఆఫ్ ఇండియా విశాఖ శాఖ అధ్యక్షుడుగా ఆర్.రామకృష్ణారావు పదవీ బాధ్యతలు స్వీకరణ



**విశాఖపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** అగ్నిమాపక భద్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని విశాఖపట్నం ప్రాంతీయ అగ్నిమాపక అధికారి డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల సమాచారం ఎల్లప్పుడూ 20 నుండి 30 నిమిషాల తర్వాత డిపార్ట్మెంట్కు చేరుకుంటుందని, వాటిని రెండు నిమిషాల్లో తెలియజేయవచ్చని, అలా అందించడంవలన భారీ అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. హెూటల్ దస్పల్లాలో జరిగిన ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం చాప్టర్ కొత్త నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి ప్రసంగించారు. ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ కొత్త చాప్టర్ ప్రెసిడెంట్ ఇంజనీర్ ఆర్. రామకృష్ణారావు, కార్య వర్గ సభ్యులతో పాటు సెక్రటరీ కె.కుమార్ రాజు లతో పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రాంతీయ అగ్నిమాపక అధికారి డి.నిరంజన్ రెడ్డి గౌరవ అతిథి డా.హెచ్.ఎన్.దాస్ అసోసియేట్ డైరెక్టర్ ఎన్.ఎస్.టి.ఎల్, ఎఫ్.ఎస్.ఎ.ఐ రీజనల్ డైరెక్టర్ ఎస్.ప్రసాద్ రాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు లీలాప్రసాద్ పాల్గొన్నారు. శ్రావణ్ షిప్పింగ్ పరిశ్రమలో అత్యుత్తమ ఫైర్ సేఫ్టీ ప్రాక్టీస్లు అమలు చేస్తున్నందుకు గాను శ్రావణ్ షిప్పింగ్ అధినేత డాక్టర్ జి.సాంబ శివరావుకు అవార్డు అందజేశారు. ఫైర్ మరియు సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఫైర్ సేఫ్టీ గురించి సభ్యులకు అవగాహన కల్పించడంలోను, వారు చేస్తున్న కార్యకలాపాలను ప్రశంసించారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు వి శ్రీనివాస్ ప్రసంగిస్తూ విశాఖపట్నం చాప్టర్ ఫైర్, సేఫ్టీపై రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన శిబిరాలు నిర్వహించి అవగాహన కల్పిం చాలని కోరారు. సురక్షిత భారత దేశాన్ని నిర్మించడానికి ఎఫ్.ఎస్.ఏ.ఐ చేస్తున్న కృషికి అందరూ చేయి కలపాలని వివిధ సమూహాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, పరిశ్రమలు, బహుళ అంతస్తుల నివాస మరియు వాణిజ్య భవనాలలో ఫైర్, సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళల భద్రతపై చాప్టర్ సమానంగా దృష్టి సారించాలని, మహిళా భద్రతా కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారత ప్రాంతీయ డైరెక్టర్ ఎస్.రంగరాజు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విశాఖపట్నంలో ఎక్కువ ప్రభుత్వరంగ కర్మాగారాలు ఉన్నందున స్థానిక పరిశ్రమలను భాగస్వామ్యం చేయడంపై ఎఫ్.ఎస్.ఎ. ఐ మరింత దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ప్రైవేట్ పరిశ్రమలు, అపార్ట్మెంట్ నివాసితులను భాగస్వామ్యం చేసి అగ్నిమాపక భద్రత, భద్రతా అవగాహన కార్యక్రమాలను రూపొందించడానికి మరిన్ని ప్రయత్నాలు చేయాలని కోరారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, చాప్టర్ నూతన అధ్యక్షుడు ఆర్.రామకృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, అగ్నిమాపక భద్రత, భద్రతా చర్యలను రూపొందించడంలో, అమలు చేయడంలో ప్రైవేట్ అసోసియేషన్లతో ఎఫ్ఎస్ఏఐ భాగస్వామిపై ద్రుష్టి సారిస్తామని అన్నారు. ఫార్మా, హాస్పిటాలిటీ, బహుళ అంతస్తుల నివాసితులు, బహుళ అంతస్తుల వాణిజ్య సంస్థలు పరిశ్రమలు సభ్యులుగా చేర్చుకోవడం ద్వారా సభ్యత్వాన్ని పెంచుకోంనేందుకు క్రుషి చేస్తామని చాప్టర్ అధ్యక్షుడు ఆర్ రామకృష్ణ రావు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో అగ్నిమాపక భద్రత, భద్రతపై సెమినార్లను నిర్వహించడంపై తన ప్రణాళికలను పంచుకున్నారు. ఎఫ్ఎస్ఏఐ విశాఖపట్నం చాప్టర్, ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాల గురించి మాజీ అధ్యక్షుడు ఎస్ పి బి రంగాచార్యులు వివరించారు. సి ఐ ఎస్ ఎఫ్ కమాండర్ నవీన్ కుమార్. ఈ సమావేశానికి మాజీ అధ్యక్షుడు బి మధు, లలితా మెటల్‌కుసు చెందిన శ్రీ బాలాజీ, శకమల్ బైద్ చైర్మన్ ఎసియన్ టెక్నాలజీ, స్థానిక పరిశ్రమలకు చెందిన ఇతర భద్రతా అధికారులు హాజరయ్యారు.

# రక్తపోటు పట్ల అప్రమత్తంగా వుండాలి

### జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్




**అనకాపల్లి, మే 17, సూర్యప్రతినిధి:** రక్తపోటు (బి.పి) పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తత తో వుండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.హేమంత్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మే 17 ప్రపంచ రక్తపోటు దినం సందర్భంగా జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో సమాజంలో రక్తపోటు బాధితుల సంఖ్య పెరుగుతున్నదని చెప్పారు. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లోపించడం, ఫాస్ట్ ఫుడ్స్ కారణంగా చిన్న వయసులోనే రక్తపోటుకు గురవుతున్నారన్నారు. 30 సం.లు దాటిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా రక్తపోటు (బి.పి) పరీక్షలు చేయించుకోవాలన్నారు. తగిన మందులు వాడాలని, నడక, వ్యాయామం చేయాలన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసంక్రమిత వ్యాధుల నివారణ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. డాక్టరు సలహా ప్రకారం తగిన చికిత్స తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కేంద్ర ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినులచే జిల్లా ఆసుపత్రి నుండి నెహ్రూచౌక్ వరకు రక్తపోటు పై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుటుంబ వైద్య విధాన సమన్వయ కర్త డాక్టర్ వీరజ్యోతి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ శివరామకృష్ణ, ఎపిడమాలజిస్ట్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు పరవాడ చీపురుపల్లి పరిధిలో

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పరవాడ, మే 17, మేజర్‌న్యూస్:** పరవాడ వాడచీపురుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో గల పలు గ్రామాలలో నేడు శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయున్నామని ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లు జంపర్ల సరి చేయడం సమస్యలను మెయింటినెన్స్ వర్కులు పూర్తి చేయడంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలవకుండా ఉండేందుకు చెట్టుకు అమ్ములు తొలగించుట వైర్లను సరి చేయుట వంటి పనుల కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేయున్నామని ఈ విషయంలో వినియోగదారులు విద్యుత్ సిబ్బందితో సహకరించాలని కోరుతున్నామని అన్నారు. ప్రధానంగా పరవాడ సబ్ స్టేషన్ పరిధిలో

గల ఇండస్ట్రియల్ ఏరియా పరవాడ, దేశపాత్రుని వానిపాలెం గొర్లీవానిపాలెంతో పాటు సమస్యను పరిధిలోగల గ్రామాలు మరియు వాడ చీపురుపల్లి పరిధిలోగల వాడచీపురుపల్లి ,ముత్యాలమ్మ పాలెం, తిక్కవానీపాలెం గ్రామాలతో పాటు ఆ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. పరవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ పొందుతున్న మిగిలిన గ్రామాల్లో కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనిందని వినియోగదారులు గమనించాలని తాము కోరుతున్నామని అన్నారు.

## రెండు బైకులు ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

**రావికమతం, మే 17, మేజర్‌న్యూస్:** మద్యం మత్తులో బైక్ పై అతివేగంగా ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న బైకును ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. శుక్రవారం దొండపూడిలో చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న శేషుకు తీవ్ర గాయలుఅయ్యాయి. కొత్తకోట గ్రామానికి చెందిన ఆకులు శేషు, బద్ది కృష్ణలుశుక్రవారం మధ్యాహ్నం పాడేరు నుంచి స్వగ్రామం వస్తుండగా ఎదురుగా కొత్తకోట నుంచి బైక్ పై వేగంగా దొండపూడి వెళుతున్న యువకుడు దొండపూడి సెంటర్లో బలంగా ఢీకొట్టారు. బైక్ నడుపుతున్న ఆకుల శేషుకి తలకు తీవ్రగాయమై రక్తపు మడుగులో పడి పోయాడు. వెంటనే కుటుంసభ్యులకు సమాచారం అందించడంతో శేషు ను కారులో నర్సీపట్నం ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు.

### నేడు పరవాడలో పెందుర్తి కూటమి నాయకులు

## కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం

**పరవాడ, మే 17, మేజర్‌న్యూస్:** పరవాడ మండలంలో గల జనసేన తెలుగు దేశం మరియు భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలతో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు నేడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ ప్రతినిధి మోటూరు సన్యాసి నాయుడు, జనసేన మండల పార్టీఅధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి జనసేన పార్టీ అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటల కు స్థానిక మరిడమాంబ కళ్యాణ మండపం (బాయ్స్ హాస్టల్ ఎదురుగా) నందు తెలుగుదేశం జనసేన బిజెపి ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు సమావేశంలో పాల్గొన్న వారితో పలు విషయాలు చర్చించనున్నారని ఈ సమావేశమునకు కూటమి లో గల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు అందరూ ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుతున్నామని అన్నారు.

### ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల

## 192వ ఉంజల్ సేవ



**అనకాపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల 192వ ఉంజల్ సేవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న వేగి నాగేశ్వరరావు అనురాధ దంపతులు, కుటుంబ సభ్యులు, అతిథులు, శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### వెంటనే షోకాజ్ నోటీసులు

## ఉపసంహరించుకోవాలి

### యూటీఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్



**అనకాపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** నాడు నేడు పథకం ఫేజ్ – 2 పనుల్లో జాప్యం చేస్తున్నారనే నెపంతో 227 మంది హెచ్‌ఎం లకు అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ షోకాజ్ నోటీసులు జారీ చేయడం అన్యాయమని యూటీఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన శుక్రవారం డిఈఓ వెంకట లక్ష్మమ్మని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో నిధులు జమ చేసి, మే నెల రెండవ వారంలో పనులు పూర్తి కాలేదనే నెపంతో 227 మంది హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. నిధులు జమ అయిన కాలం నుంచి నేటి వరకు ప్రభుత్వం ఉపాధ్యాయులను అనేక పనుల్లో నిమగ్నం చేసిందని ఆయన చెప్పారు. ఈ రెండు నెలల కాలంలో పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేషన్, స్పాట్ వాల్యుయేషన్, సార్వత్రిక ఎన్నికల శిక్షణలు, ఎన్నికల విధులు మొదలగు పనులలో ఉపాధ్యాయుల%శీ%దరూ నిమగ్నమై ఉన్నారనీ, అలాంటప్పుడు మరి కొంత సమయం ఇవ్వాలని కోరారు. ఎన్నికలు పూర్తి అయిన వెంటనే షోకాజ్ నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ వేధింపులు గా కనిపిస్తోందన్నారు. కాబట్టి వెంటనే షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డి ఈ ఓ వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ ఈ డిమాండ్ ను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జోగా రాజేష్, సీనియర్ నాయకులు చిట్టియ్య, బాబూరావు, సతీష్, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

### ఐదు గంటలు ఆలస్యంగా.. వందేభారత్ ఎక్స్‌ప్రెస్

**విశాఖపట్నం, మే 17 మేజర్‌న్యూస్:** విశాఖ నుంచి సికింద్రా బాద్‌కు గురువారం ఉదయం 5.45 గంటలకు బయలుదేరాల్సిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20833) ఐదు గంటలు ఆలస్యమయింది. సాంకేతిక కారణాల వల్ల ఉదయం 8.45 గంటలకు బయలు దేరుతుందని అధికారులు తొలుత పేర్కొన్నా... దాదాపు 10.45 గంటలకు బయలుదేరింది. దీంతో మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరాల్సిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20834) రాత్రి 8 గంటలకు బయలుదేరింది. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారుదాదర్ వరకే నడవనున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్: భువనేశ్వర్ నుంచి ముంబయి వెళ్లాల్సిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11020)ను భద్రతా పరమైన పనుల నేపథ్యంలో ఈ నెల 16 నుంచి 31 వరకు దాదర్ వరకు కుదించి నడపనున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. జూన్ ఒకటిన ముంబయి నుంచి బయలుదేరాల్సిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11019) అక్కడి నుంచి కాకుండా దాదర్ నుంచే బయలుదేరుతుంది. విశాఖ–ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16వ తేదీ రాత్రి 11.20 గంటలకు విశాఖలో బయలుదేరాల్సి ఉండగా 17వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు బయలుదేరేలా మార్పు చేశారు.

## జీవన జ్యోతి బీమా రెండు లక్షలు
# అందించిన బి ఎం రవికుమార్



**సీతంపేట, మే 17, మేజర్‌న్యూస్:** రాజన్నగూడకి చెందిన సవర సన్నాయి ఆకస్మికంగా చనిపోవడం జరిగింది. అతని పేరు మీద ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సీతంపేట శాఖయందు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా కట్టడం వలన అతని కుటుంబానికి ఆసరాగా,తన కుమార్తె సవర ప్రమీలకు బ్రాంచ్ మేనేజర్ పాండ్రంకి రవి కుమార్ చేతుల మీదుగా 200000/- రెండు లక్షల రూపాయలు చెక్కు శుక్రవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ సంవత్సరానికి జీవనజ్యోతి భీమకు 436/- కట్టడం వలన సహజ మరణానికి 200000/- మరియు సురక్ష భీమకు 20/- కట్టడం వలన ప్రమా దభీమా 200000 వర్తిస్తుందని చెప్పారు. అకౌంట్ ఉన్నవాళ్లందరూ కేంద్రప్ర భుత్వం పెట్టిన ఈ పథకంలో ఖచ్చితంగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఫీల్డ్‌ఆఫీసర్ ఎన్. మనోజ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం
## ప్రధాన అర్చకులు చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు



**నరసన్నపేట, మే 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని పురాతన శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో నేటి నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు తెలియజేశారు. 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను మహోత్సవ సారథులు జోష్యుల జగన్నాథ శర్మ, మావుదూరు జగదీష్ బాబు, చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రతిరోజు వివిధ పూజా కార్యక్రమాలు, వాహన సేవలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలలో ఆస్థాన పురోహితులు, ఋత్విజులు పాల్గొననున్నారు. భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి కృష్ణమాచార్యులు, ఆలయ ధర్మకర్తలు పొట్నూరు చినవీరభద్ర స్వామి, పొట్నూరు కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం



**సీతంపేట, మే 17, మేజర్‌న్యూస్:** సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు వయసుగల మహిళ శుక్రవారం ఉదయం అనగా తేదీ 17.5.2024 ఉదయం 9 గంటలకు సీతంపేట మండలం పులి పుట్టి గ్రామం దగ్గరలో గల ఎర్ర చెరువు దగ్గర ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించింది.ఈ మహిళ గురించిఆచూకీ తెలిసిన వాళ్లు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయగలరని పోలీస్ లు కోరుతున్నారు ఎస్ ఐ సీతంపేట 6309990883, సి ఐ పాలకొండ - 6309990820. ఇదిలా ఉండగా సంఘటనా స్థలానికి పాలకొండ డి ఎస్ పి జి వి కృష్ణా రావు, సి ఐ చెంద్రమౌళి, సీతంపేట, పాలకొండ ఎస్ ఐ లు జగదీష్ నాయుడు, ప్రశాంకుమార్‌లు సందర్శించారు.క్లూస్ టీమ్ ని పోలీస్ లు రప్పించారు. ఎటువంటి సమాచారం రాకపోడంతో మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పాలకొండ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ జగదీష్ నాయుడు విలేకర్లుకు తెలిపారు.

# 18న క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



**గొలుగొండ, మే 17, మేజర్‌న్యూస్:** ఈ నెల 18న శనివారం గొలుగొండ మండలం చీడిగుమ్మల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద హోమి బాబా క్యాన్సర్ స్క్రీనింగ్ వారు సౌజన్యంతో వైద్య పరీక్షలు చేసేందుకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చీడిగుమ్మల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ధనుంజయ్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా గర్భాశయ, నోటి, రొమ్ము క్యాన్సర్ క్యాన్సర్ కి సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని చెప్పారు. కాబట్టి ప్రజలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 జరిగే ఈ మెడికల్ క్యాంపును ఉపయోగించుకోవాలని కోరారు.

## మాకవరపాలెం మండలంలో
# పెరిగిన ఓటింగ్ శాతం

**మాకవరపాలెం, మే 17, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలంలో సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. మండల వ్యాప్తంగా 46406 మంది ఓట్లు ఉండగా 40058 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందుకోసం మొత్తం 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. వజ్రగడ పోలింగ్ బూత్ 204లో 957 మంది ఓటర్లకు 822 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే 205లో 783కి 668, 206లో 743కి 664, 210లో 717కి 619, 211లో 797కి 720, మల్లవరం 212లో 936కి 809, గిడుతూరులో 213లో 1011కి 755 మంది ఓట్లు వేశారు. అదే విధంగా పోలింగ్ బూత్ 214లో 920కి 750, 215లో 705కి 582, బయ్యవరం 216లో 267కి 225, 217లో 877కి 768, మాకవరపాలెం 218లో 731కి 605, 219లో 912కి 725, 220లో 464కి 423, 221లో 649కి 535 ఓట్లు పలయ్యాయి. బూత్ 222లో 805కి 632, 233లో 640కి 530, పైడిపాల 224లో 644కి 535, 225లో 668కి 520, పాపయ్యపాలెం 234లో 986కి 882, తాడపాల 235లో 1048కి 923, అప్పన్నదొరపాలెం 236లో 413కి 364, కొత్తతూటిపాల 237లో 921కి 799, 238లో 649కి 547, 239లో 750కి 640, మామిడిపాలెం 240లో 930కి 788, జెడ్.గంగవరం 241లో 688కి 621, శెట్టిపాలెం 242లో 1133కి 1027, భీమబోయినపాలెం 243లో 1200కి 1067, రాచపల్లి 244లో 913కి 826, 245లో 990కి 860, 246లో 876కి 755, రామన్నపాలెం 247లో 712కి 635, యరకన్నపాలెం 248లో 761కి 629, తామరం 249లో 663కి 581, 250లో 737కి 632, 251లో 853కి 727, పిపి.అగ్రహారం 252లో 836కి 715, బిఎస్‌పేట 253లో 698కి 656, జంగాలపల్లి 254లో 810కి 732, 255లో 721కి 653, జి.కోడూరు 256లో 853కి 734, 257లో 762కి 641, 258లో 1149కి 964, నగరం 259లో 754కి 661, జి.వెంకటాపురం 260లో 694కి 616, 261లో 341కి 291, బూత్ 262లో 400 మంది ఓటర్లకు 372 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# శాంత కల్యాణ అనురాగ నిలయంలో అన్నదానం

**- స్టాఫ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తూ నిరంతర సేవలు కొనసాగించటం గొప్పవిషయం**
**- అందరికీ స్ఫూర్తిగా గిరజాల మహాలక్ష్మి**



**శ్రీకాకుళం, మే 17, మేజర్‌న్యూస్:** స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తూ, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యురాలుగా నిరంతర సేవలు కొనసాగించటం గొప్పవిషయమని, అందరికీ స్ఫూర్తిగా గిరజాల మహాలక్ష్మి నిలుస్తుందని రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు శుక్రవారం అన్నారు. ఈ రోజు ఆర్.భాస్కర్ జన్మదినం సందర్భంగా స్థానిక శాంత కల్యాణ అనురాగ నిలయంలో వృద్ధులకు, పిల్లలకు అందాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం జగన్ మోహన్ రావు మాట్లాడుతూ భాస్కర్ కు జన్మదిన శుభాకాంశలని, అర్ధాంగి మహాలక్ష్మి నిత్యం ఏదో ఒక సేవలో భాగమౌతున్నారని, నిరంతర రక్త సేవకురాలని ఈ రోజు తన భర్త భాస్కర్ జన్మదినం కావటంతో కుటుంబ సభ్యులు, అన్ని స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులతో కలసి అన్నవితరణ చెయ్యటం హర్షణీయమన్నారు. మహాలక్ష్మి, భాస్కర్ వృద్ధులకు స్వయంగా వడ్డించి మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం చెయ్యటం ఆనందంగా ఉందన్నారు. అనురాగ నిలయంలో కేక్ కటింగ్ చెయ్యటంతో పిల్లలు, వృద్ధులు ఆనందానికి అవధులు లేవని, ప్రతి ఒక్కరూ తమ జన్మ దిన, పెళ్లి వేడుకలు, ఇతరాత్ర వేడుకలలో ఇటువంటి కార్యక్రమాలలు చేసి అందరిలో స్ఫూర్తినింపాలని విశిష్ట అతిధులు యశోదమ్మ ఫౌండేషన్ దేవిడ్ మాదారపు, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ఉపాధ్యక్ష్యులు పాలకొండ. ప్రశాంత్, మీడియా ప్రతినిధి, సామాజిక సంఘ సేవకులు ఉర్లం. శివతేజ, లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం. సునీల్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో అనురాగ నిలయం ప్రతినిధి నంది. ఉమా శంకర్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు అవినాష్, పొదుగు చరణ్, జిల్ సాయి, మదర్స్ లవ్ సుప్రజ రౌత్, ట్రెజరర్ హెల్పింగ్ హాండ్స్ బెహరా. ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ప్రభుత్వ వైద్యశాలలో సాఫ్టవేర్ ఇంజినీర్

**- నిండు గర్భిణీకి రక్తదానం**
**- యువత ముందుకు రావాలి**
**- రిమ్స్ వైద్యురాలు ఎస్. సునీత**



**శ్రీకాకుళం, మే 17, మేజర్‌న్యూస్:** యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చెయ్యాలని, శ్రీకాకుళంలో ఏ రక్త నిధిలో కూడా నిల్వాలు లేవని, రానున్న రోజులలో డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశాలున్నాయని, రక్త నిధులలో రక్త నిల్వాలు ఉండాల్సిన అవసరముందని రిమ్స్ ప్రముఖ వైద్యురాలు ఎస్. సునీతశుక్రవారం తెలిపారు. శ్రీకాకుళం జిల్లా, ఉర్లం గ్రామానికి చెందిన నిరుపేద ఆర్. యమున గర్భ సమస్యతో బాధపడుతూ స్థానిక రిమ్స్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్నారు. వేసవి దృశ్య రిమ్స్ రక్త నిధిలో రక్త నిల్వాలు లేక దాతలు కోసం వేచి చూడాల్సి వస్తుంది. శ్రీకాకుళం పోలాకి గ్రామానికి చెందిన సాయి, ఉర్లం. శివతేజ ఉర్లం పిహెచ్సి లో నర్స్ బాధ్యతలు నిర్వహిస్తున్న సరస్వతి, రిమ్స్ లో స్టాఫ్ నర్స్ గిరిజా మహా లక్ష్మి, రిమ్స్ బ్లడ్ కౌన్సెలర్ ఎస్. తాతారావు, మదర్స్ లవ్ ఫౌండర్ సుప్రజ రౌత్, ఎమెర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది. ఉమా శంకర్ ల సహాయంతో వృత్తి రీత్యా చెన్నై హెచ్.సి.ఎల్ సాఫ్ట్వేర్ కంపెనీలో ఇంజినీర్ గా విధులు నిర్వర్తిస్తూ సెలవులకి శ్రీకాకుళం రావటంతో సంప్రదించిన వీరు యమున పరిస్థితి వివరించగా స్పందించిన శ్రీకాకుళం జిల్లా, పోలాకి మండలం, జోళ్ళవలస గ్రామానికి చెందిన ఎల్.విజయ్ కుమార్ రిమ్స్ వైద్యశాలకు వచ్చి తన ఓ పాజిటివ్ రక్తపు సిరాను అందించి గర్భిణీ ప్రాణాలు కాపాడారు. ఎల్. విజయ్ కుమార్ మొదటి సారి రక్త దానం చెయ్యటం విశేషమని డా. సునీత తోపాటు పలు వురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, రిమ్స్ రక్త నిధి కౌన్సెలర్ ఎస్. తాతారావు, రిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తపోటును నియంత్రించుకుంటే ప్రాణాలకు ముప్పు

**అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన, ర్యాలీలు**




**పూసపాటిరేగ, మే 17, మేజర్‌న్యూస్:** అధిక రక్తపోటును నియంతనుంచుకోకుంటే ప్రాణాలకే ముప్పుగా ఏర్పడుతుందని పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజేశ్వర్మ అన్నారు. అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి రాజేష్ వర్మ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం తో పాటు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రధాన వీధిలో అధిక రక్తపోటు వలన కలిగే అనర్థాలపై ర్యాలీ రూపంలో పలు నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి రాజేష్ వర్మ మాట్లాడుతూ 30 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ అధిక రక్తపోటుకు సంబంధించిన బీపీతోపాటు చక్కెర వ్యాధికి సంబంధించి ఆరోగ్య పరీక్షలను చేయించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మారుతున్న వాతావరణ పరిస్థితులతో పాటు ఆహారపు అలవాట్లలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధిక రక్తపోటును నియంత్రించేందుకు ఉప్పు,కారం వంటి వాటిని తగ్గిస్తూనే కోపాన్ని అదుపు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు.అధిక రక్తపోటుకు ప్రధాన కారణంగా తలనొప్పి,వాంతులు, తల తిరగడం వంటి ప్రాథమిక లక్షణాలుగా భావించి, ఈ లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండా ఒకవేళ ఈ లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రాజేష్ వర్మ, ప్రమీల దేవి ఆరోగ్య సిబ్బంది నానమ్మ, ఉమాపతి, మహేశ్వరి, వేదమణి, ఎస్వీ రమణ,బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై కదలిన పంచాయితీ యంత్రాంగం

**- ఇదే స్ఫూర్తితో అన్ని ఆక్రమణలు తొలగించాలి**
**- పేటలోని చెరువులను పరిరక్షించండి**
**- మేజర్ పంచాయతీ ప్రజల విజ్ఞప్తి**



**నరసన్నపేట, మే 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని స్థానిక గాంధీనగర్, ప్రశాంతి నగర్ లకు ఆనుకుని ఉన్న కొత్త కర్ర చెరువు ఆక్రమణలపై మేజర్ పంచాయితీ ఈవో సవర చిన్నారావు ఆధ్వర్యంలోని గ్రామపంచాయతీ, రెవిన్యూ సిబ్బంది ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు . ప్రశాంతినగర్ వెనుక భాగంలో కొందరు కొత్తకర్రచెరువు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం పరిశీలించిన ఈవో గ్రామ పంచాయతీ, రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించి, సర్వేనెంబర్ 44లో ప్రభుత్వ భూమిగా గుర్తించి, ఆక్రమణ తొలగింపు ప్రక్రియను జెసిబి సహకారంతో నిర్వహింపచేశారు. కొత్తకర్రచెరువు రెవెన్యూ రికార్డుల ప్రకారము సర్వేనెంబర్ 44లో 6 ఎకరాల 92 సెంట్లు విస్తీర్ణం లో ఉండగా ప్రస్తుతం 2 ఎకరాలు కూడా లేకపోవడం గమనార్హం. పట్టణ పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమణ చేస్తే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని, పోరంబోకు, ప్రభుత్వ భూములు, చెరువు గర్భాలు ఆక్రమణలపై తమకు తెలియజేస్తే పరిశీలించి చర్యలు చేపడతామని ఈవో చిన్నారావు అన్నారు. నరసన్నపేట పట్టణ పరిధిలోని అనేక చెరువులు ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాబడ్డాయని వాటి పైన ఇలాంటి తొలగింపు ప్రక్రియ చర్యలను చేపట్టి ప్రభుత్వ ఆస్తులను రక్షించాలనిప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీమ చింత కాయ ప్రయోజనాలు



**పలాస/మందస, మే 17, మేజర్‌న్యూస్:** సీమ చింత (గుబ్బ కాయలు) లేదా పిథెసెల్లోబియం డుల్సే (శాస్త్రీయ నామం) లేదా కికార్ (రాజస్థాన్‌లో పిలుస్తారు) అనేది మైమోజేసీ కుటుంబానికి చెందిన చెట్టు. దీని ఫలములు చూడుటకు చింతకాయలవలె ఉంటాయి. ఇది ఇంగ్లీషు వారి నుండి దిగుబడి అయినదిగా భావిస్తుండుట వలన దీనిని సీమచింతగా వ్యవహరిస్తారు. దీని కాయలు నల్లని రంగుకల గింజలు కలిగి ఉంటాయి.. నల్లని గింజల చుట్టూ ఉండే తెల్లని తియ్యటి పప్పు ను అందరూ ఇష్టంగా తింటారు. ఆంగ్లంలో ఈ ముళ్ళ చెట్టును అంటారు. దీనిని మనిలా టామరిండ్ ( మనిలా చింత అని కూడా అందురు.ఇది పసిఫిక్ తీరానికి చెందినది మరియు ఈ మొక్క జన్మస్థలం అమెరికా. ఇది మెక్సికో, మధ్య అమెరికా మరియు ఉత్తర దక్షిణ అమెరికా ప్రక్కనే ఉన్న ఎత్తైన ప్రాంతాలు, కరేబియన్, ఫ్లోరిడా, గువామ్, ఇండియా, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, థాయిలాండ్ మరియు ఫిలిప్పీన్సలో విస్తృతంగా లభిస్తుంది. హిందీలో సీమ చింతను విలాయతీ ఇమ్లీ ( విదేశీ చింత) అనీ, విలాయతీ బబూల్ ( విదేశీ తుమ్మ) అని అందురు. జిలేబీ చుట్టలలాగా ఉండే సీమ తుమ్మ కాయల్ని హిందీలో జంగ్లీ జలేబీ అని కూడా అంటారు. మరాఠీ భాషలోనూ ఈ చెట్టును విలాయతీ చించ్ (విదేశీ చింత)అందురు.. మన గ్రామీణులు కొందరు ఈ సీమతుమ్మ కాయల్ని సీతమ్మ కాయలు అంటున్నారు. పాకిస్తాన్‌లో దీనిని 'జంగిల్ జలేబీ' అని పిలుస్తారు. కువైట్‌లో, దీనిని "షోకాట్ మద్రాస్". అందురు. సీమ, విలాయతీ శబ్దాలు ఈ చెట్టు మన దేశానికి బయట నుంచి వచ్చినవేనని తెలుపుతున్నాయి. కొందరు ఈ కాయలను, వాటిలోని తెల్లని పప్పును కూర వండుకుంటారు. ఈ కాయలను పశువుల మేతగానూ వినియోగిస్తారు. విత్తన పాడ్స్ లో తీపి మరియు పుల్లని గుజ్జు ఉంటుంది, దీనిని మెక్సికో, పాకిస్తాన్ మరియు భారతదేశంలో పచ్చిగా తింటారు. కొన్ని చోట్ల వివిధ మాంసం వంటకాలకు తోడుగా మరియు చక్కెర మరియు నీటితో ('అగువా డి గుమాచిల్') పానీయాలకు బేస్ గా ఉపయోగిస్తారు. నల్లని మెరిసే గింజలపైన ఉండే తెల్లని తియ్యటి పప్పు ఒకోసారి పండి ఎర్రగా కూడా అవుతుంది. ఈ పప్పు తో మెక్సికో లో లెమొనేడ్ వంటి షర్బత్ తయారు చేస్తారు.

# అనుమానాస్పద రీతిలో పెదంచాల యువకుని మృతి

**పలాస/మందస, మే 17, మేజర్‌న్యూస్:** పలాస మండలం పదం చలా గ్రామానికి చెందిన యువకుడు ఒరిస్సా జానారావు 35 సంవత్సరములు గల యువకుడు మంగళవారం ఉదయము గంగువాడ ఈదులపల్లి గ్రామాల మధ్య గల మెట్ట వద్ద అనుమానాస్పద స్థితిలో గాయాలు పాలయ్యాడు ఈయనను గుర్తించిన స్థానికులు విశాఖపట్నం అక్కడ మెరుగైన వైద్యము సాధ్యం కాకపోవడంతో మళ్లీ పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గురువారం రాత్రి ఆయన మృతి చెందాడు దీనిపై ప్రాథమికంగా లభించిన కథనం ప్రకారం సోమవారం రోజు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ఏజెంట్గా ఆయన వ్యవహరించాడు అయితే కొంతమంది ప్రత్యర్థ వర్గీయులు పథకం ప్రకారమే దీనిపై దాడి చేసినట్లు తెలుస్తుంది.

కాగా సమీప బంధువులు మాత్రం వీరిని రోడ్డు ప్రమాదంగా అభివర్ణించారు దీనిపై కాశిబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి శుక్రవారం ఉదయము పోస్టుమార్టం పోస్టుమార్టం జరిపారు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు కావడంతో దీనిని రాజకీయ రచ్చ చేసేందుకు ఆ గ్రామస్తులు అంగీకరించడం లేదు కనుక ఈ దిశలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు అదేవిధంగా పలాస మండలంలో ప్రజల గ్రామము రాజకీయ నేపథ్యం ఉన్నటువంటి పరిస్థితి మృతునికి ఒక భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు మృతుడు కర్రల వ్యాపారం చేసుకుని జీవనోపాధి పొందుతున్నాడు.

# నవ ధాన్యాల సాగు - నేలతల్లి బాగు
## రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ హేమ సుందర్



**పాచిపెంట, మే 17, మేజర్‌న్యూస్:** నేలలో పోషకాలు క్షీణించకుండా భూసారాన్ని కాపాడుకోవడానికి ఏకైక మార్గం నవ ధాన్య పచ్చిరొట్ట విత్తనాలు అని రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ ఏపీ సీఎం అఫ్ హేమ సుందర్ అన్నారు. మండలంలో శుక్రవారం మాతుమూరు, పాంచాలి గ్రామాలలో ప్రకృతి సేద్య ఖరీఫ్ ప్రణాళికను వివరించడానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖ రాజు తో కలిసి మా ట్లాడుతూ సాలూరు సబ్ డివిజన్ పరిధిలో నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలను రైతుల కు చేరువ చేయాలని తెలిపారు. భూసార పరిరక్షణకు ఏకైక మార్గం నవ ధాన్య ప చ్చిరొట్ట విత్తనాలు సాగు చేసి భూమిలో కలిగే దున్నాలని తెలిపారు. నవధాన్యాలు కట్టే, జనుము, జీలుగా, పిల్లి పెసర, పెసర మినుము ఉలవలు తోటకూర గోంగూ ర కొత్తిమీర బీర బొబ్బర అలసంద రాగులు కొర్రలు వంటి పలు చిరుధాన్యాలు, కాయి ధాన్యాలు ఆకుకూరలు అన్ని రకాల ను కలిపి ఎకరానికి సుమారు 15 కిలోలు చల్లుకుని పూత దశలో కలియ దున్నుకుంటే నేలలో జీవవైవిధ్యం పెరిగి పలు రకాల వేరు వ్యవస్థల వలన జీవ ద్రవ్యం ఏర్పడి సేంద్రియ కర్బన శాతం పెరగడం వలన భూమి సారవంతం అవుతుందని తెలిపారు.

## జూన్ 18న మాడుగుల మోదకొండమ్మ జాతర



**మాడుగుల, మే 17, మేజర్‌న్యూస్:** మాడుగుల మోదకొండమ్మ జాతరకు సంబంధించి శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాధు శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడినాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు అమ్మవారి ఆలయం వద్ద, సాయంత్రం 6:15 నిమిషాలకు గ్రామంలో పండగ చాటింపు మే, 21వ తేదీ మంగళవారం ఉదయం తొమ్మిది గంటల ఐదు నిమిషాల నుంచి అమ్మవారి ఆలయం నుంచి ఘటాలు బయలుదేరి 10 గంటల ఐదు నిమిషాలకు శతకం పట్టు వద్ద కొలువు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే అమ్మవారి మాలధారణ ఆదివారం నుంచి జరుగు తుందని, మాలధారణకు సంబంధించి కొనుగోలు చేస్తున్న అమ్మవారి మాలధారణ దండలను ఉచితంగా ఆలయం వద్ద ఇవ్వబడునని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కుప్పిలి భవానిశంకర్, ధర్మశెట్టి అప్పారావు, ఢిల్లీ నానాజీ, పల్లెల రాము, ద్రాక్షారపు అచ్చుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 నుంచి వార్షిక
# కళ్యాణ మహోత్సవములు

**- ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి**
**- తోటపల్లి శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఏర్పాటు**



**గరుగుబిల్లి, మే 17, మేజర్‌న్యూస్:** తోటపల్లి శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ఈనెల 19వ తేదీ నుండి శ్రీ కోదండ రామస్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి వైశాఖ శుద్ధ పౌర్ణమి వరకు అనగా ఈనెల 19నుండి 23వ తేది వరకు పాంచాహ్నిక దీక్షతో ఆలయ అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీకోదండరామస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవములను ఘనంగా నిర్వహించనున్నా మని దేవస్థానం కార్య నిర్వాహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడిం చారు. ఈవార్షిక కళ్యాణ మహోత్సవములు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఈవో సూర్యనారాయణ కోరారు.

## పశువులకు జబ్బవాపు రాకుండా
# టీకాలు వేయించాలి

**- ఉల్లి భద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్**
**- ఆర్.బి.కెల పరిధిలో పశువైద్య శిబిరాలు నిర్వహణ**



**గరుగుబిల్లి, మే 17, మేజర్‌న్యూస్:** పశువులకు జబ్బవాపు వ్యాధి రాకుండా ఉండేందుకు ముందస్తుగా గ్రామపంచాయతీల్లో వైద్య శిబిరాలు నిర్వహించి టీకాలు వేయడం జరుగుతుందని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ వెల్లడించారు. మండల పరిధిలోని శివ్వాము గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరమును నిర్వహిం చారు. ఈసందర్భంగా గ్రా మంలోని పశువులకు జబ్బవాపు నివారణకు సంబంధించి టీకాలను వేశా రు. అనంతరం పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు పలురకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పశువుల్లో వచ్చే జబ్బ వాపు వ్యాధి మరియు గొర్రెలలో వచ్చే చిటికె వ్యాధుల నివారణకు విధిగా రైతులు టీకాలను వేయించాలన్నారు. జబ్బవ్వాపు వ్యాధి తెల్లజాతి రకాలైన ఆవులు ఎద్దులకు సోకుతుందన్నారు. అదేవిధంగా ఆరోగ్యంగా బలంగా ఉండే పశువుల్లో ఈవ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. తొలకరి చినుకులు పడిన అనంతరం ఉష్ణ ప్రాంతాలు, తేమగా ఉండే ప్రాంతాల్లో ఉన్న పశువులకు ఈవ్యాధి సోకుతుందని తెలిపారు. బ్యాక్టీరియావల్ల ఈజబ్బువాపు వ్యాధి వస్తుందన్నారు. కలుషితమైన ఆహారము తినడం వల్ల మరియు కలుషిత నీరు తాగడంవల్ల ఈవ్యాధి పశువులకు ఆశిస్తుందని చెప్పారు. మూగ జీవాలకు ఎటువంటి వ్యాధులు ప్రబలిన పశు వైద్య కేంద్రాల్లో, రైతు భరోసా కేంద్రాల్లో మందులు అందు బాటులో ఉన్నాయన్నారు. రైతులు విధిగా తమ పశువులకు టీకాలను వేయించాలని కోరారు. ఈకార్య క్రమంలో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎఫ్ స్లిప్పులను ఆన్లైన్లో ఉంచాలి
### : యూ.టీ.యఫ్



నరసన్నపేట, మే 17, మేజర్న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆర్. వెంకట్రామన్‌ను కలిసి పలు సమస్యలపై ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. 2019-20, 2020- 21, 2021-22, 2022- 23 ఆర్థిక సంవత్సరములను సంబం ధించి ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతాల వివరాలను ఆన్లైన్లో ఉంచాలని ,దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బూస్టర్ స్కీం క్లైములు పరిష్కారానికి తగు చర్య తీసుకోవాలని, పదవీ విరమణ క్లైములు త్వరితగతిన పరిష్కరించాలని, ఇటీవల ఎయిడెడ్ యాజమాన్యం నుంచి మండల పరిషత్,జిల్లా యాజమాన్యం లోకి మారిన ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతా నెంబర్ల మంజూరుకు చొరవ చూపాలని కోరడం జరిగింది .ఈ ప్రాతినిధ్యంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు లండ బాబురావు ,బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా కోశాధికారి రవికుమార్, జిల్లా కార్యదర్శి హెచ్ అన్నాజీరావు, రాష్ట్ర కౌన్సిలర్ పి. అప్పారావు, ఎల్ కోదండ రామయ్య,రెడ్డి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు. 10 రోజుల లో సమస్యలు పరిష్కరిస్తామని జడ్పీ సీఈఓ వెంకట్రామాన్ హామీ ఇచ్చారు.

## కలెక్టర్‌ను అభినందించిన లైన్స్ క్లబ్ ప్రతినిధులు



శ్రీకాకుళం, మే 17, మేజర్న్యూస్: జిల్లా కలెక్టర్ ను అభినందించిన లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతినిధులు... 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో గల పార్లమెంటు మరియు అసెంబ్లీ స్థానాలకు గాను ఓటింగ్ శాతం పెంచేందుకు గాను మరియు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు గాను లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతినిధులు చాంబర్లో కలిసి అభినందనలు తెలియజేశారు. కలిసిన వారిలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్ , అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, డాక్టర్ బాడాన దేవభూషణ రావు మరియు కంఠం వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

పలాస/మందస, మే 17, మేజర్న్యూస్: ఎన్టీఆర్ అభిమానుల సంఘం, పలాస మందసలో ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో తారకరాముడి జన్మదిన వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ కూటమి అభిమానులు, కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## గొల్లాదిలో ఉచిత కంటి వైద్య శిబిరం



బాడంగి, మే 17, మేజర్న్యూస్: మండలంలోనిగొల్లాది గ్రామంలో శుక్రవారం వెంకటరామ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు వైష్ణవ్ ఐ కేర్ సెంటర్ చిట్టి చారిటబుల్ ట్రస్ట్ పేదవారికి అనుకూలంగా ఉండే లా తన స్వగ్రామంలో బొబ్బిలి జనసేన పార్టీ ఇంచార్జ్ గిరడ అప్పల స్వామి ఆహ్వా నం మేరకు ఆ గ్రామానికి చెందిన పలువురు కంటి రోగులకు ఉచితంగా తనిఖీలు నిర్వహించారు. విజయనగరం దళిత సంఘ అధ్యక్షులు, పార్వతీపురం జనసేన పా ర్టీ ఇంచార్జ్ ఆధాడ మోహన్ గొల్లాది సర్పంచ్ ప్రతినిధిశంకర్ రావు ఎంపీటీసీ సభ్యులు గోవింద్ రామభద్రపురం ప్రోగ్రామ్స్ కమిటీ లీడర్ సంతోష్ కుమార్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి లక్ష్మనాయుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంర్రెటీ శ్రీను పేకేటి సురేష్ అవినాష్ పైల హరిప్రసాద్ చి క్కాల సందీప్ నర్సింగరావు రాజుగారు అలానే జనసేన వీర మహిళ విభాగం నుం డి బంటుపల్లి దివ్య,రామలక్ష్మి,లక్ష్మి, వరలక్ష్మి తదితర గ్రామ పెద్దలు జనసైనికులు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారు తెలిపారు.

## గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం
### విద్యార్థులకు పలు అంశాల్లో ఉచిత శిక్షణ - కార్యదర్శి బి.లక్ష్మి

విజయనగరం బ్యూరో, మే 17, మేజర్న్యూస్: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మే 15వ తేదీ నుంచి ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించినట్టు కార్యదర్శి బి.లక్ష్మి వెల్లడించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు, గణితం, పేపర్ క్రాఫ్ట్, పుస్తక పఠనం, కథలు చెప్పడం, చదివించడం, పుస్తక సమీక్ష, డ్రామా, కవితలు, కంప్యూటర్ శిక్షణ, సంగీతం, డాన్స్, భగవద్గీత శ్లోకాలు, చదరంగం, క్యారమ్స్, యోగా వంటి అంశాల్లో ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని జిల్లాలోని విద్యార్థులు యీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయ భవనంలో యీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వేసవి శిక్షణ శిబిరంలో చేర్పించి సెలవులను సద్వినియోగం చేసుకొనేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ శిక్షణ శిబిరాలపై అదనపు సమాచారం కోసం 7995012482, 8008023401 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## గ్రామాల్లో ప్రశాంత వాతావరణంనకు సహకరించాలి
### డీ ఏస్ పీ మహేంద్ర



వంగర, మే 17, మేజర్ న్యూస్: గ్రామాల్లో ఎలాంటి గొడవలకు పోకుండా ప్రశాంతంగా ఉండడానికి ఇందుకు గాను అందరూ సహకరిం చాలని ట్రైనీ డీ ఎస్ పి మహేంద్ర, ఎస్ ఐ జనార్ధనరావు ప్రజలనుకోరారు.శుక్రవారం నాడు రాత్రి మండలంలో కొండచాకరాపల్లి, కె.కొత్తవలస గ్రామాల్లో ప్రజలుతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు సహకరిం చారని, ఇపుడు కూడా గ్రామాల్లో కౌంటింగ్ పూర్తియ్యే వరకూ గ్రామాల్లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు, సంఘటన లు జరగకుండా అందరూ సహక రించాలని ప్రజలను కోరారు. ఏ గ్రామంలో అయినా ఎటువంటి సంఘటనల జరిగిననూ అందుకు కారకులైన వారి పై చట్ట పరమైన చర్యలు తప్పవ ని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగటానికిసహకరించే విధంగా ప్రస్తుతం కూడా వ్యవహరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పోలీసులు ఆయా గ్రామాల పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



శ్రీకాకుళం, మే 17, మేజర్న్యూస్: బెహరా మనోవికాస కేంద్రంలో అన్నదానం తాత పేరునే కాదు నట ప్రఖ్యాతిని చాటి చెప్పిన మనవడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ మరిన్ని విజయాలు అందుకోవాలని గొండు శంకర్ ఆకాంక్ష. శ్రీకాకుళం జిల్లా, నగర జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో తారకరాముడి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు దుంగ శ్రీధర్, నగర అధ్యక్షుడు, కళ్యాణరామ్ ఫాన్స్ రాష్ట్ర కన్వీనర్ బుర్రి మధు ఆధ్వర్యంలో స్థానిక బెహరా మనోవికాస కేంద్రంలో దివ్యంగులకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అభిమానులు, దివ్యంగుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి తినిపించి ఎన్టీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, దివంగత నందమూరి తారకరామారావు నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, తాతకు తగ్గా వారసుడిగా జూనియర్ ఎన్టీఆర్ తన నట విశ్వరూపంతో ప్రపంచ దేశాల్లో అభిమానుల మనసు దోచుకున్నరన్నారు. తెలుగు జాతి గౌరవాన్ని నాడు ఎన్టీఆర్ ఢిల్లీ స్థాయిలో చాటి చెపితే, తెలుగు సినిమా ఖ్యాతిని నేడు జూనియర్ ఎన్టీఆర్ ప్రపంచ స్థాయికి తెచ్చారన్నారు. సినివినిలాకాశంలో ఆయన మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని అయన అభిమానులు చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియా డారు. దుంగ శ్రీధర్, బుర్రి మధు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా నగరంలో నాలుగు రోజుల పాటు సామాజిక సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీర రమణయ్య, ఎన్టీఆర్ ఫాన్స్ అసోసియేషన్ నాయకులు పీ. గోవింద్, పీ. శ్రీనివాసరావు, శంకర్, అభిమానులు ఈశ్వర్, ప్రసాద్, గంగరాజు, మల్లి, పేట పద్మ, అభినయ్, రాంబాబు, షణ్ముఖ, నేతాజీ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలి



- ప్రతీ ఒక్కరికి శారీరక వ్యాయామం అవసరం
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మీనాక్షి

శ్రీకాకుళం, మే 17, మేజర్న్యూస్: ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు అలవర చుకోవాలి, ప్రతీ ఒక్కరికి శారీరక వ్యాయామం తప్పనిసరి అని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి.మీనాక్షి అన్నారు. మే 17 ప్రపంచ రక్తపోటు దినోత్సవం సంద ర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారి కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మీనాక్షి జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మీనాక్షి మాట్లాడుతూ నేడు సమాజంలో 18సంవత్సరాలు నిండిన వారిలో 25శాతం రక్త పోటుకు గురవుతున్నారన్నారు. వ్యాయామం తగ్గడమే ప్రధాన కారణమని, ప్రతీ ఒక్కరు వారంలో 5 రోజులు 30 నుండి 40 నిమిషాలు వ్యాయామం చేయాల న్నారు. అలాగే ఉప్పు, స్వీట్స్, నూనెలు వాడకం తగ్గించి ముందస్తు జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం అన్నారు. తరచుగా బీపీ చెక్ చేయించుకోవాలని అలాగే క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. వీటితో పాటు, వైద్య అధికారుల సూచనల మేరకు, ప్రతీ ఒక్కరు జీవనశైలిలో మార్పులు చేసుకుంటూ, ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు అలవారుచుకుని, శారీరక వ్యాయామం, బీపీ నియంత్రణలో ఉంచుకునేందుకు కృషి చేస్తామని ర్యాలీలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఆశా వర్కర్స్ నుండి ప్రతీ ఒక్కరూ సమాజంలో ఉన్న తోటి వారిలో, బీపీ స్క్రీనింగ్ యొక్క ప్రాధాన్యత వివరించి, ఆరోగ్యకర జీవన ప్రమాణాలు అలవరచుకోవాలని అవగాహన కల్పించి, తద్వారా గుండె సంబంధిత వ్యాధులు నియంత్రణలో అందరూ భాగస్వామూ లవుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా. ఈశ్వరి దేవి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, డా. సుజాత, డా. శ్రీదేవి, ఎన్.సి.డి పైడి అప్పారావు, డిపిఎంఓ డా.జి.వి.వెంకట లక్ష్మి, వాన సురేష్, డి.పిఓ జి. సన్యాసి నాయుడు, మురళీ, ఎ. ఎన్. ఎమ్ లు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సంతోషపురం గ్రామసమీపంలో ఏనుగులు సంచారం
### పంట పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్న రైతులు

గరుగుబిల్లి, మే 17, మేజర్న్యూస్: మండల పరిధిలోని సంతోషపురం గ్రామ సమీపంలో శుక్రవారం ఏనుగులు సంచరిస్తునాయి. కొమరాడ, జియ్యమ్మవలస , మండలాల పరిధిలో సంచరించిన ఏనుగుల గుంపు మండల పరిధిలోని గిజబ గ్రామ సమీపంలో గురువారం సంచరించాయి. అయితే గిజబ పరిసర ప్రాంతాలలో సంచరించిన ఏనుగుల గుంపు ప్రస్తుతం సంతోషపురం గ్రామ సమీపంలోని పంట పొలాల్లో సంచరిస్తున్నాయి. పంట పొలాల్లో సంచరిస్తున్న ఏనుగులు గుంపు పంటలను పాడు చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పంట పొలాల్లో ఏనుగులు సంచరి స్తుండడంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు వేయించండి
### పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్



కోటబొమ్మాళి, మే 17, మేజర్న్యూస్: కోటబొమ్మాళి మండలంలో ఉచిత టీకాలు వేయు కార్యక్రమం మే నెలలో ప్రారంభమైందని, ప్రతి రైతు పశువులకు టీకాలు వయించాలని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కురుడు పంచాయతీలో రామయ్యపేట , కురుడు, కురుడు కాలనీ గ్రామాలలో సుమారు 261 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతుందని, కావున రైతులందరూ కూడాను పశు వైద్య సిబ్బందికి సహకరించి .తమ యొక్క పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని, సరైన కాలంలో సక్రమంగా వేయించుకొని, వ్యాధులు రాకుండా నివారించుకోవాలని కోరారు. అంతేకాకుండా ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయి. ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడుతుంటాయి. 90-95% మరణాల రేటు ఉంటుంది. అలాగే మేత ఆపడం, లేవలేకపోవడం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుంది. దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతుంటాయి. కావున టీకాలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లఖినేని కిరణ్ కుమార్ తో పాటు , వెటర్నరీ అసిస్టెంట్ కె.ముకుందరావు, సహాయకులు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల ప్రాక్టీసుకి అవసరమైన అన్నిరకాల
# పిటిషన్లు ఉచితంగా అందించే ఏర్పాట్లు భేష్
### జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి



శృంగవరపుకోట, మే 17, మేజర్న్యూస్: జూనియర్ న్యాయవాదుల ప్రాక్టిసుకి అవసరమైన అన్ని రకాల క్రిమినల్, సివిల్ పిటిషన్లను ఉచితంగా అందించే స్టాల్ ను ఏర్పాటు చేసిన స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరిదేముడును ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి అభినందించారు. ఎస్.కోట కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో జూనియర్ న్యాయవాదుల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన పిటిషన్ల స్టాల్ ను జూనియర్ సివిల్ జడ్జి వాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టులో సీనియర్ న్యాయవాదులు చేసే సివిల్, క్రిమినల్ కేసుల వాదనలు, ఇతర ప్రొసీడింగ్స్ ను జూనియర్ న్యాయవాదులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రాక్టీసుకి అవసరమైన సివిల్, క్రిమినల్ చట్టాలకు సంబంధించిన పుస్తకాల పఠనం, కోర్టులో వేసే వ్యాజ్యాల తయారీ వంటివి సీనియర్లు నుండి నేర్చుకునే విధంగా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సూరిదేముడు, మాజీ అధ్యక్షులు అల్లు సత్యాజీ, ఉపాధ్యక్షుడు ఎం.అప్పారావు, మీడియా సెక్రటరీ డబ్ల్యు.ఎస్. శర్మ, లైబ్రరీ సెక్రటరీ ఆర్.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ ఎల్.అప్పారావు, ట్రెజరర్ బి.త్రిమూర్తులు, సీనియర్ న్యాయవాదులు గేదెల ప్రకాష్, ఎం.దొరబాబు, వారాది ఈశ్వరరావు, టీవీఆర్ మూర్తి, బడబళ్ల రామకృష్ణ, ఎం.అనూరాధ, బి.వెంకటరావు, జి.చిట్టిబాబు, సంతోష్, బొబ్బిలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బలగాల మోహరింపు



సంతబొమ్మాళి, మే 17, మేజర్న్యూస్: మూలపేట, జగన్నాధపురం, నౌపడ మూడు రోడ్లు, నౌపడ, టెక్కలి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో శుక్రవారం ప్రత్యేక పోలీస్ బలగాలు మోహరించాయి. జిల్లా ఎస్పీ జీ.ఆర్ రాధిక పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం కి పోలీసు బలగాలు నౌపడ చేరుకున్నాయి. అక్కడ నుంచి నౌపడ, మూలపేట తదితర ప్రాంతాల్లో బలగాలు విస్తృతంగా మోహరించాయి. మూలపేట పోర్టు నిర్మాణ ప్రాంతం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోర్టు సంబంధిత వాహనాలను నిలుపుదల చేస్తామని పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చారని, ఎలక్షన్ కోడ్ తో పాటు 144 సెక్షన్ ఉండడంతో ఎటువంటి గొడవలుసంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బలగాలు కొద్దిరోజులు ఉంటాయని



పోలీసులు తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని పరిణామాల దృష్ట్యా పోలీసు యంత్రాంగం మోహరించినట్టు తెలుస్తోంది.

**టీడీపీ ముఖ్యనేతలు హౌస్ అరెస్ట్ :**

టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి టెక్కలి సంతబొమ్మాళి కోటబొమ్మాళి మండలాలకు చెందిన పలువురు టీడీపీ ముఖ్య నాయకుకు శుక్రవారం పోలీసులు నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేశారు. టెక్కలి టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి, టౌన్ అధ్యక్షుడు కోళ్ల లవకుమార్ పాటు దల్లి ప్రసాద్ రెడ్డి, రెయ్యి ప్రీతీష్, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, మల్ల బాలకృష్ణ తదితరులను శు క్రవారం వేకువజామునకే పోలీసులు వారి ఇళ్లకు చేరుకుని హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే పలువురు టీడీపీ కార్యకర్తలకు పోలీసులు నోటీసులు అందించారు. మూల పేట వాహనాలను అడ్డగించకుండా ముందస్తు అరెస్ట్ అని నోటీసులిచ్చి తెలిపారు.

## ఈవిఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీచేసిన కలెక్టర్



శ్రీకాకుళం/ఎచ్చెర్ల, మే 17, మేజర్న్యూస్: సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ కి సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా మనజీర్ జిలాని సమూన్. ఈనెల 13తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం లను భద్ర పరిచే ఎచ్చెర్ల శివాని ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూము ను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్ సందర్శించి భద్రత ఏర్పాట్లు శుక్రవారం పరిశీలించారు. రిజిస్టర్ లో సంతకం చేసారు. ఈ క్రమంలో స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డును, జిల్లా ఆర్మ్ పోలీస్ గార్డును మరియు సివిల్ పోలీస్ బందోబస్తును పరిశీలించి పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు, నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణపై ఆరా తీసీ, 24%ఇ%7 సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నిర్లక్ష్యం వహించకుండా తనిఖీ అధికారులు నిరంతరం ప్రహారాను తనిఖీ చేయాలని, పలు అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి దిశ నిర్దేశాలు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి వారితో శ్రీకాకుళం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి సిహెచ్ రంగయ్య, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనకు ఎంతో కీలకం
### : డి ఎం ఓ



పార్వతీపురం టౌన్, మే 17, మేజర్న్యూస్: మలేరియా నియంత్రణ ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన దోమల మందు పిచికారీ(ఐఆర్ఎస్)ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) టి. జగన్ మోహనరావు అన్నారు. తొలి దశ పిచికారిలో భాగంగా లోక్సల పిహెచ్ పరిధిలో గల పలు గిరిజన గ్రామాల్లో శుక్రవారం జరిగిన మలేరియా స్ప్రేయింగ్ ను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు .జోగిదరమెట్ట,గిరిజన సంక్షేమ వసతి గృహం-దోకిశీలలలో పర్యటించి గిరిజనులకు స్ప్రేయింగ్ పై అవగాహన కల్పించారు. స్ప్రేయింగ్ చేస్తున్న తీరును పరిశీలించి, ఇళ్ళలో ఉన్న ఎన్ని గదులకు పిచికారీ చేస్తున్నదీ గమనించారు. దోమల మందు ఏసిఎం 5% రసాయనం వినియోగించే మోతాదు, స్ప్రే చేసిన ఇళ్ళ వివరాల పై ఆరా తీశారు. గ్రామంలో జ్వరాలపై ఆరా తీసి, జ్వర లక్షణాలతో ఉన్న వ్యక్తికి అక్కడికక్కడే నిర్ధారణ పరీక్ష చెయ్యించి మాత్రలను అందజేశారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ డి.సూర్యనారాయణ, వైద్యాధికారి డా.ఐశ్వర్య, సబ్ యూనిట్ అధికారి ధనుంజయరావు, ఈఓ శ్రీనివాసరావు, సూపర్వైజర్స్ కృష్ణంరాజు, రామకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలికల హాస్టల్‌లో
# ప్రవేశాలకు ఆహ్వానం

విజయనగరం బ్యూరో, మే 17, మేజర్న్యూస్: విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నగరంలోని తహశీల్దారు కార్యాలయ సమీపంలో నడపబడుతున్న విభిన్నప్రతిభావంతుల బాలికల హాస్టల్‌లో 30 ఖాళీలు వున్నాయని, వీటిలో2024-25 సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ శాఖ జిల్లా అధికారి జి.వి.బి.జగదీష్ తెలిపారు. 1 నుంచి 10వ తరగతుల్లోను, ఇంటర్ ఆపై తరగతులు చదువుతున్న విభిన్నపతి భావంతులైన బాలికలకు ఇందులో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రవేశం పొందిన వారికి ఉచితంగా భోజన, వసతితో పాటు కాస్మొటిక్ ఛార్జీలు, సంవత్సరానికి నాలుగు జతల యూనిఫాంలు, నోటు పుస్తకాలు, ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. వసతిగృహంలో ప్రవేశం పొందగోరే బాలికలు సదరం ధృవీకరణ పత్రం ప్రకారం 40శాతం అంగవైకల్యం కలిగివుండాలన్నారు. గ్రామ సచివాలయం నుంచి జారీచేసిన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతోపాటు బదిలీ ధృవీకరణ పత్రం(టిసి), రేషన్ కార్డు, ఆధార్, స్టడీ సర్టిఫికెట్ తదితర ధృవపత్రాలను జతచేసి తమ దరఖాస్తులను విభిన్నప్రతిభావంతుల సంక్షేమశాఖ కార్యాలయానికి అందజేయాలని కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థినులు నగరంలోని తహశీల్దారు కార్యాలయం సమీపంలోని విభిన్న ప్రతిభావంతుల బాలికల వసతిగృహాన్ని నేరుగా సంప్రదించాలని సూచించారు. ఇతర సమాచారం, వివరాల కోసం 9100685216 ఫోన్ నెంబరు ద్వారా మేట్రిన్ ను సంప్రదించాలని కోరారు.

## జగన్నాధపురంలో ఎఫ్.పీ.సీ
### ప్రపంచ రక్తపోటు దినోత్సవంపై అవగాహన



సంతబొమ్మాళి, మే 17, మేజర్న్యూస్: మండలంలో నౌపడ పంచాయతీ జగన్నాధపురంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ నందిని ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవ సందర్భంగా అధిక రక్తపోటు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ నందిని మాట్లాడుతూ రక్తపోటు స్థాయి సాధారణ స్థాయి కంటే పెరగడాన్ని హైపర్ టెన్షన్ అంటారని ఇది చాలా ప్రాణంతకరమైన వ్యాధని వివరించారు. హైపర్ టెన్షన్ తో బాధపడుతున్న వారు స్ట్రోక్ , గుండె జబ్బులు మూత్రపిండాల రుగ్మతలు వంటి ఇతర ఆరోగ్య పరిస్థితిలో ప్రమాదాన్ని ఎదుర్కొంటారని తెలిపారు. హైపర్ టెన్షన్ ఉన్నవారు తీవ్రమైన తలనొప్పి ఛాతి నొప్పి గుండె వేగంగా కొట్టుకోవడం తల తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం వాంతులు ఆందోళన గందరగోళం చెవిలో శబ్దాలు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. అధిక రక్తపోటు తగ్గాలంటే ఆహారంలో ఉప్పును బాగా తగ్గించాలని ధూమపానం, మద్యపానం చేయకూడదని బరువు ఎక్కువగా ఉంటే తగ్గించుకోవాలన్నారు. నడక పరుగు వంటి వ్యాయామాలు చేయలన్నారు. పైలక్షణాలు ఏవైనా మీలో కనిపిస్తే తేలికగా తీసుకోకూడదని ఆలస్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. ఎఫ్ పీ సి కార్యక్రమంలో భాగంగా రోగులకు వైద్యాధికారిణి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎం.వి గోవిందరావు, హెచ్ వి సూర్యకళ, ఎంఎల్ హెచ్ పీ సుజాత, ఏఎన్ఎం లక్ష్మీకాంతం, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

